www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 12 జూన్ 2023

దాట్ల శ్రీదేవి ట్రస్ట్ సేవలు భేష్

కాళ్ల: దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మాజీ ఎంపిపి వేగేశ్న వెంకట గోపాలకృష్ణరాజు అన్నారు. కాళ్లకూరు పద్మావతి తాగునీటి చెరువులో మూడు రేవులు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు ఆదివారం శ్రీకారం చుట్టారు. మాజీ ఎంపిపి వేగేశ్న వెంకట గోపాలకృష్ణరాజు మాట్లాడుతూ కాళ్లకూరులో ఎంతో మంది ధనవంతులు ఉన్నప్పటికీ వెంకట్రామరాజు తాను సంపాదించిన దాంట్లో అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నారన్నారు. పద్మావతి తాగునీటి చెరువులో దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.5లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు దాట్ల వెంకట్రామరాజు స్వచ్ఛందంగా మంచి అభివృద్ధి పనులు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు రామారావు, కట్టా సతీష్, చిటికెన సూర్యనారాయణ, కట్టా బాబ్జి, కోలా ఆంజనేయులు, చిటికెన లక్ష్మణరావు, కట్టా పెద్దిరాజు, గణపతి పాల్గొన్నారు.

బడికి వేళాయె..!

- నేడు పాఠశాలలు పున:ప్రారంభం
- వేసవి తీవ్రతతో వారం రోజుల వరకూ ఒంటి పూట బడులు
- విద్యాకానుక కిట్లు పూర్తిస్థాయిలో అందించేనా
- గతేడాది నాణ్యతలేని వస్తువులతో విద్యార్థుల అవస్థలు
- అరకొరగానే నాడు-నేడు పనులు
- ప్రయివేటు ఫీజుల దోపిడీని అడ్డుకునే వారే కరువు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పాఠశాలలకు వేసవి సెలవులు ఆదివారంతో ముగిశాయి. సెలవుల అనంతరం సోమవారం స్కూళ్లు మళ్లీ తెరుచుకోనున్నాయి. బడిగంటలు మోగనుండటంతో విద్యార్థులంతా ఇక బడిబాట పట్టనున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు మొత్తం 4,278 వరకూ ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 3.39 లక్షల మంది విద్యార్థులుండగా, ఎయిడెడ్‌లో దాదాపు 14 వేల మంది, ప్రయివేటు స్కూళ్లలో రెండు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు ప్రభుత్వం విద్యాకానుక కింద కిట్లు అందిస్తోంది. విద్యాకానుక కిట్‌లో మూడు జతల యూనిఫారం, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, బ్యాగ్ పెట్టి విద్యార్థులకు అందించాల్సి ఉంది. స్కూళ్లు తెరిచిన రోజునే విద్యాకానుక కిట్లు విద్యార్థులందరికీ అందించనున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అటువంటి పరిస్థితి ఉండటం లేదు. గతేడాది విద్యాసంవత్సరం ప్రారంభమైన కొన్ని నెలల వరకూ విద్యాకానుకకు సంబంధించిన వస్తువులు ఇస్తూనే ఉన్నారు. అంతేకాకుండా విద్యాకానుక కింద విద్యార్థులకు ఇస్తున్న వస్తువులు నాణ్యత లేకపోవడంపై గతేడాది తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. నాసిరకమైన బ్యాగు, బూట్లు విద్యార్థులకు సంబంధంలేని కొలతలతో ఇవ్వడం వంటి ఘటనలు నెలకొన్నాయి. దీంతో విద్యార్థులు ప్రభుత్వం అందించిన బూట్లు, బ్యాగులు, బెల్టు వంటివి లేకుండానే స్కూళ్లకు హాజరైన పరిస్థితి ఉంది. ఈ ఏడాది అటువంటి పొరపాటు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతునప్పటికీ విద్యాకానుక అందిన తర్వాతే నాణ్యతపై స్పష్టత రానుంది. సోమవారం స్కూళ్లు తెరుచుకుంటున్నప్పటికీ విద్యాకానుక కిట్లు ఇప్పటికీ పూర్తిస్థాయిలో స్కూళ్లకు చేరలేదని తెలుస్తోంది. యూనిఫారం ఇప్పుడిప్పుడే మండల కేంద్రాలకు చేరుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాదైనా విద్యాకానుక కిట్లు సకాలంలో అందిస్తారో.. లేదో చూడాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన రెండోవిడత నాడు-నేడు పనులు సైతం అరకొరగానే పూర్తయిన పరిస్థితి ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 475 స్కూళ్లలో నాడు-నేడు పనులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇప్పటి వరకూ సగం స్కూళ్లలో కూడా పనులు పూర్తి కాలేదని తెలుస్తోంది. ఇసుక వంటి మెటీరియల్ కొరత కారణంగా పనులు ముందుకు సాగలేదని సమాచారం. దీంతో చాలా స్కూళ్లలో విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడనుంది. ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయినప్పటికీ చాలా స్కూళ్లలో భాషా పండితులు, వ్యాయామోపాధ్యాయుల కొరత వేధిస్తున్నట్లు చెబుతున్నారు. వెంటనే ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తే తప్ప విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉండదని చెప్పొచ్చు.

17 వరకూ ఒంటిపూట బడులే

వేసవి ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గకపోవడంతో స్కూళ్ల పున:ప్రారంభాన్ని వాయిదా వేయాలని బాలల సంరక్షణ హక్కుల కమిషన్ విద్యాశాఖ మంత్రికి ఈ నెల తొమ్మిదో తేదీన లేఖ రాసింది. ప్రభుత్వం మాత్రం స్కూళ్ల పున: ప్రారంభం యథావిధిగా కొనసాగిస్తూ ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఒంటిపూట బడులు నిర్వహించే విధంగా ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 7.30 గంటలకు స్కూల్ ప్రారంభించి 11.30 గంటల వరకూ నిర్వహించాలని, అనంతర మధ్యాహ్నం భోజనం పెట్టి 12 గంటలకు విద్యార్థులను పంపించాలని ఉత్తర్వుల్లో తెలిపింది. దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు ఇంటికి తిరిగెళ్లేటప్పుడు ఎండదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రయివేటు ఫీజుల దోపిడీని అడ్డుకునే వారే కరువు

జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం వెయ్యికిపైగా ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లు నడుస్తున్నాయి. దీనిలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థుల వరకూ చదువుతున్నారు. సాధారణ స్కూళ్లలో కూడా ఎల్‌కెజికి రూ.20 వేలు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. పుస్తకాలు, యూనిఫారం తమ స్కూల్‌లోనే కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు కొల్లగొడుతున్న పరిస్థితి ఉంది. ఫీజులకు సంబంధించిన వివరాలను స్కూళ్లలో డిస్‌ప్లే చేయాలని నిబంధన ఉన్నప్పటికీ 90 శాతానికిపైగా స్కూళ్లలో ఇది అమలుకాని పరిస్థితి ఉంది. అర్హులైన ఉపాధ్యాయులను నియమించకుండా ప్రయివేటు స్కూళ్లు నడిపిస్తున్న వారిపైనా చర్యలు లేకుండాపోయాయి. ప్రభుత్వ స్కూళ్ల విలీనం, ఉపాధ్యాయుల కొరత వంటి కారణంగా తల్లిదండ్రులు ప్రయివేటు స్కూళ్ల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇదే అదునుగా ప్రయివేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా దోచేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాదైనా ప్రయివేటు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి ప్రయివేటు దోపిడీకి అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

దీక్షకు కెవిపిఎస్, మాల మహానాడు సంఘీభావం

యలమంచిలి: మండలంలోని చించినాడ గ్రామంలో పేదలకు చెందిన పెరుగులంక భూముల నుంచి అక్రమ మట్టి తరలింపునకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన దీక్ష ఆదివారానికి 5వ రోజుకు చేరింది. ఈ దీక్షకు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పెనుగొండ మండలం నుండి నరసాపురం మండలం వరకూ అనేక వందల ఎకరాల్లో పెరుగులంక భూములు ఉన్నప్పటికీ కేవలం చించినాడ గ్రామంలో దళితులకు చెందిన లంక భూములే ఈ నాయకులకు కనిపించడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. రెండు నెలలకు పైగా ఈ భూముల కోసం వందల మంది దళితులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం, ఆఖరికి మట్టి తరలింపునకు అడ్డు వచ్చారనే కారణంతో దళితులను పోలీసులచేత లాఠీఛార్జి చేయించి మహిళలని కూడా చూడకుండా నడిరోడ్డుపై ఈడ్చేశారని తెలిపారు. అయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇప్పటికైనా మట్టి తవ్వకాలను ఆపి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కానేటి బాలరాజు, ఏడుకొండల శ్రీనివాస్, దేవ సుధాకర్, సరిపల్లి జయప్రభ, చెల్లు బోయిన వడ్డి కాసులు, తెన్నేటి స్టాలిన్, మురాలా జయసింగ్, విప్పర్తి నన్ని, విప్పర్తి నాని, మురాల రాజేష్, పల్లేరు వెంకటస్వామి, శెట్టిమి భాస్కరరావు, కానేటి ప్రియాంక పాల్గొన్నారు

మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి

బిల్లులతో.. ఆక్వా రైతుల్లో గుబులు

సబ్సిడీ వర్తించక లక్షల్లో విద్యుత్ బిల్లులు - రొయ్య ధర పతనంతో ఆందోళన

ప్రజాశక్తి - కాళ్ల

ఒకవైపు రొయ్య ధరలు పతనం.. మరోవైపు అధిక విద్యుత్తు బిల్లులతో ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో రొయ్యలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. దీనికితోడు వాతావరణం ఒక్కోసారి ఒకలా మారుతుండడంతో ఎక్కువ మంది రైతులు పట్టుబడులకు సిద్ధమయ్యారు. ఫలితంగా వ్యాపారుల వద్దకు ఇబ్బడి ముబ్బడిగా సరుకు చేరడంతో ధరలను గణనీయంగా తగ్గించేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎగుమతికి సిద్ధంగా ఉన్న రొయ్యలు

ఉమ్మడి జిల్లాలో రొయ్యల సాగు విస్తీర్ణం

ఉమ్మడి జిల్లాలో 1.2 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. వార్షిక ఉత్పత్తి నాలుగు లక్షల టన్నులు. వార్షిక ఆదాయం రూ.18 వేల కోట్లు. 24 శీతల గిడ్డంగులు ఉన్నాయి. రొయ్యల సాగు లాభాలు పండిస్తోం దంటూ జిల్లాలో ఇబ్బడిముబ్బడిగా సారవంతమైన భూములను సైతం నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల చెరువులుగా మార్చేశారు. ఇప్పటికీ చెరువుల తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం రొయ్యల ధరలు పతనం కావడం, వాతావరణ మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు హెచ్చు తగ్గులతో రొయ్యలు చనిపోతుండడంతో రైతులు తక్కువ కౌంట్‌లో సైతం పట్టుబడులు చేస్తున్నారు. ఒకేసారి పట్టుబడులు ఊపందుకోవడంతో దీన్ని అవకాశంగా తీసుకుని వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు గణనీయంగా తగ్గించేశారని, దీనికి తోడు అధిక విద్యుత్ బిల్లుల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆక్వా రైతుల ఆందోళన చేస్తున్నారు.

అధిక విద్యుత్ బిల్లులు..

జూన్ ఆరంభంలో చేతికొచ్చిన కరెంట్ బిల్లులు చూసి ఆక్వా రైతులకు ముచ్చెమటలు పట్టాయి. ఆక్వా సబ్సిడీ వర్తించకపోవడంతో కరెంటు బిల్లులో నగదు తడిసి మోపెడైంది. కొంతకాలంగా ఆక్వా రైతులకు ఇ-షిప్ నమోదు కాలేదనే సాకుతో విద్యుత్ సబ్సిడీ తొలగించి విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారు. గతంలో సబ్సిడీ రూ.10 వేల నుంచి రూ.40 వేలు వచ్చే విద్యుత్ బిల్లులు రూ.80 వేల నుంచి రూ.3.20 లక్షల వరకూ వచ్చాయి. కాళ్ల మండలంలో సుమారు 180 మంది, ఉండి నియోజకవర్గంలో 367 మంది ఆక్వా రైతులకు ఇ-ఫిష్ నమోదు కాకపోవడంతో రైతులకు కోటి రూపాయల వరకూ విద్యుత్ బిల్లు రూపంలో అదనపు భారం పడింది. రొయ్యల రైతులు సరైన గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల్లో ఉన్నారు. ఇదే సమయంలో అధికారుల తప్పిదం వల్ల సబ్సిడీ వర్తించక పెరిగిన విద్యుత్ ఛార్జీలు రైతుకు గుదిబండగా మరి రోడ్డున పడ్డారు. ఆక్వా రైతులకు ఇ - షిప్ నమోదు చేసి తొలగించిన విద్యుత్ సబ్సిడీలను పునరుద్ధరించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.

వాతావరణం మార్పులు..

మూడు నెలల నుంచి జిల్లాలో ఎండలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. రెండు రోజుల నుంచి మబ్బులు మేఘాలు వర్షాలతో వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకున్నాయి. దీని కారణంగా రొయ్యలకు ఆక్సిజన్ అందక చనిపోతున్నాయని రైతులు చెబుతున్నారు.

కొనుగోళ్లు తగ్గాయి..

నాణ్యతలేని రొయ్య పిల్లలు (సీడ్), పెరిగిన మేత ధరలు, విద్యుత్ ఛార్జీల మోత, రొయ్యలకు వివిధ రకాల వ్యాధులు సోకడంతో రైతులు సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. వ్యాపారులు కొనుగోళ్లు బాగా తగ్గించడం వల్ల మార్కెట్లో రొయ్య ధర దారుణంగా పతనమైంది. క్షేత్రస్థాయిలో సరైన ధర లభించక నష్టాల సాగు చేస్తున్న రొయ్య సాగుదారులకు తాజాగా విద్యుత్ కోతలతో సతమతమవుతున్నారు. వాతావరణం మారడంతో రొయ్యల చెరువుల్లో ఏరియేటర్లు నిరంతరం తిప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

రొయ్యల ధరలు..

రెండు నెలల్లో వంద కౌంట్ వనామీ రొయ్యల ధర కిలో రూ.310 ఉండేది. మొన్నటి వరకూ 250 రూపాయలు. ప్రస్తుతం రూ.180కు దిగజారింది. రొయ్యల సాగు ఖర్చు బాగా పెరిగిపోయింది. రూ.లక్షల నష్టాలతో రొయ్య రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు చెల్లించాలంటే రైతుకు కేజీకి రూ.180 ఇస్తున్నారు. మూడు వారాలు ఆగితే రూ.190 చెల్లిస్తున్నారు. ఆక్వా రైతులు కేజీ రూ.50 నుంచి 60 రూపాయల వరకూ నష్టపోతున్నారు.

భారంగా మారిన విద్యుత్ బిల్లులు

పెన్మెత్స పృథ్విరాజు, ఆక్వా రైతు, కాళ్లకూరు

10 ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నాను. మార్చి వరకూ విద్యుత్ సబ్సిడీ వర్తించింది. రూ.50 వేలు విద్యుత్ బిల్లు వచ్చేది. ఏప్రిల్, మే నెలలకు సంబంధించి విద్యుత్ సబ్సిడీ వర్తించకపోవడంతో రూ.3 లక్షల ఇరవై వేల రూపాయలు బిల్లు వచ్చింది. మత్స్యశాఖ అధికారులు ఇ-ఫిష్ నమోదు ప్రక్రియ చేయకపోవడంతో విద్యుత్ సబ్సిడీ వర్తించలేదు.

పెరిగిన పెట్టుబడి..

ఆరేటి రంగారావు, ఆక్వా రైతు దొడ్డనపూడి

ఎక్స్‌వేటర్‌తో చెరువు తవ్వకం, పంపింగ్ కోసం పైపులు, నీరు తోడడం, విద్యుత్ సౌకర్యం, అక్కడి నుంచి చేప, రొయ్య పిల్లలు వేయడంతో పెట్టుబడి భారం అనిపిస్తోంది. తర్వాత వైరస్, తెగుళ్ల పరీక్షలు, మందులు ఆక్సిజన్, ఏరియేటర్లు, కూలీలు, ఇతర పెట్టుబడులు తడిసి మోపెడవుతోంది. ఎకరం చేపల చెరువు తవ్వి పంట దిగుబడి వచ్చేసరికి రూ.5 లక్షల వరకూ పెట్టుబడి అవసరం. రొయ్యల చెరువుకు రూ.6 లక్షల వరకూ పెట్టుబడి అవసరం. లీజ్ భూములు అయితే మరో లక్ష అదనం.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

టిడిపి నేతలు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆచంట

ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆచంట రైతు సంఘం కార్యాలయంలో టిడిపి మండల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కేతా మీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పితాని పాల్గొని మాట్లాడారు. మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నమూనాలో ఒక భాగం మాత్రమే అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయఘంటా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుంచి 2023 వరకూ విద్యుత్ ఛార్జీలను వివిధ రూపాల్లో పెంచి వినియోగదారుల నెత్తిమీద అధిక భారం మోపి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కరెంట్ బిల్లుల పెంపుపై వైసిపి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. ఈ దోపిడీ చేసే విధానాన్ని అడ్డుకుని ప్రజలపై మోపుతున్న భారాన్ని తగ్గించేందుకు త్వరలోనే ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి శ్రీరాములు, సర్పంచి గుబ్బల మాధవరావు, ఎంపిటిసి తమ్మినీడి పృథ్వి కుమార్, నాయకులు బీరా నరసింహమూర్తి, తమ్మినీడి ప్రసాద్, చిలుకూరి శ్రీనివాస్, కేతా మురళి, నాగార్జున పాల్గొన్నారు.

భీమవరంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

అమిత్ షా గోబ్యాక్

జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం

విశాఖపట్నంలో అమిత్‌షా పర్యటన నేపథ్యంలో అమిత్ షా గోబ్యాక్ గోబ్యాక్ అంటూ చేసిన నిరసనలు హోరెత్తాయి. అమిత్ షా, బిజెపి పెద్దలు ఆంధ్ర రాష్ట్రంలో అడుగు పెట్టే హక్కులేదని, రాష్ట్రానికి అన్యాయం చేశారని సిపిఎం నేతలు విమర్శించారు. భీమవరం మెంటేవారితోట సిపిఎం కార్యాలయం వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వం, అమిత్ షా రాష్ట్రంలో ఎలా పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టి, రైల్వేజోన్, ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు నిధులు ఇవ్వకుండా ఆంధ్రులకు తీరని ద్రోహం చేసిందన్నారు. అమిత్ షాకు ఆంధ్రాలో అడుగుపెట్టే హక్కులేదన్నారు. ఆయన పర్యటనను ప్రజలంతా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.వాసుదేవరావు, ఎం.వైకుంఠరావు, పట్టణ కమిటీ సభ్యులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, కార్యర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

తణుకు రూరల్ : తొమ్మిదేళ్ల మోడీ పాలనలో ఎపికి అన్యాయం చేసిన బిజెపి అగ్రనేత అమిత్ షా గో బ్యాక్ అని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి. ప్రతాప్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర సెంటర్ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మోడీ తొమ్మిదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించడానికి నేడు విశాఖ వస్తున్న అమిత్ షా గో బ్యాక్ అంటూ నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్, నాగరాజు మాట్లాడుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రానికి, దేశానికి చేసిందేమిలేదని విమర్శించారు. ఈ తొమ్మిదేళ్ల ప్రజలు ఆస్తులైన ప్రభుత్వరంగాలను అంబానీ, అధానీలకు దారదత్తం చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలపై భారాలు వేసి, కార్పొరేట్లకు వరాలు ఇచ్చిన ఘనుడు మోడీ అన్నారు. ఎపికి ఇచ్చిన హామీలు, ప్రత్యేక హోదా వంటివి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 32 మంది బలిదానాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా మోడీ అమ్మకానికి పెట్టారని గుర్తు చేశారు. బిజెపి వల్ల ఈ దేశానికి ఎలాంటి ఉపయోగమూ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, బొద్దాని మురళీకృష్ణ, కోరాడ సుధీర్‌బాబు, ఎన్.అప్పారావు, ఎన్.రాధాకృష్ణ, బి.కృష్ణ కిషోర్, నర్సింహారావు, పిడి.మూర్తి, ఎన్.శివ, రాంప్రసాద్, సుగుణరావు, పి.భాస్కరరావు, నాగరాజు పాల్గొన్నారు.

టీ తాగేందుకు ఆగితే..!

రెండు ప్రాణాలను బలిగొన్న ట్రావెల్స్ బస్సు

రోడ్డుపై నిల్చొన్నవారిని, ఆపై వ్యాన్‌ను ఢీకొన్న బస్సు

ఇద్దరు దుర్మరణం, మరో ఆరుగురికి తీవ్ర గాయాలు

ఘొల్లుమన్న జిన్నూరుపాలెం

ప్రజాశక్తి - పోడూరు

ఆ గ్రామంలోని యువకులంతా సరదాగా తలుపులమ్మలోవ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా అంతా ఐషర్‌వ్యాన్ మాట్లాడుకున్నారు. శనివారం అర్ధరాత్రి సమయంలో సమీప బంధుమిత్రులంతా సుమారు 35 మంది వ్యాన్‌లో బయల్దేరారు. ఉత్సాహంగా ప్రయాణం సాగుతుండగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం సమీపంలో మురారి గ్రామం వద్దకు ఆదివారం తెల్లవారుజామున చేరుకున్నారు. ఈ క్రమంలో అంతా టీ తాగాలని అక్కడే రోడ్డు పక్కనే ఉన్న టీ కొట్టు వద్ద వ్యాన్ రోడ్డు పక్కగా ఆపి దిగారు. టీ తాగనివారు వ్యాన్‌లో ఉండగా మరికొందరు టీ తాగుతున్నారు. టీ తాగినవారు వ్యాన్ వెనుక భాగంలో రోడ్డుపై నిల్చొని మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో ఒక్కసారిగా రాజమండ్రి వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన ట్రావెల్స్ బస్సు తొలుత రోడ్డుపై నిల్చొనవారిని ఢీకొని, ఆపై వ్యాన్‌ను బలంగా ఢీకొంది. ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా హహాకారాలు నెలకొన్నాయి. ఈ ప్రమాదంలో కుక్కల ఉమా సత్యసాయి (23) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఏడుగురు గాయాల పాలవ్వగా వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ తరలించారు. వారిలో పెచ్చెట్టి ఆంజనేయులు (23) చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. కుక్కల వంశీ కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా చెల్లబోయిన సాయి భీమవరంలోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కలగంపూడి చంద్రశేఖర్, గుబ్బల శ్రీనివాసు పాలకొల్లులోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుక్కల సురేష్, కుక్కల బాలాజీ రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతులు ఉమా సత్యసాయి మృతదేహానికి పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆదివారం మధ్యాహ్నం జిన్నూరుపాలెం తీసుకొచ్చారు. మృతుడు ఉమాసత్యసాయి ఇటీవలే పాలిటెక్నిక్ పూర్తి చేసి కానిస్టేబుల్ పరీక్షలో పాసై ఫిజికల్ టెస్టుకు సిద్ధపడుతున్నాడు. అతని తండ్రి సూరిబాబు గుజరాత్‌లో స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తుండగా తల్లి వెంకటేశ్వరి గృహిణి. మృతుని సోదరి దివ్య పీజీ చదువుతోంది. గుజరాత్ నుంచి తండ్రి సూరిబాబు వచ్చాక అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మరో మృతుడు ఆంజనేయులు తల్లిదండ్రులు సత్యనారాయణ, లక్ష్మి వ్యవసాయ కూలీలు. ఆంజనేయులు టెన్త్ చదివి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి రెండేళ్లు ఉండి ఏడాది కిందటే స్వగ్రామానికి వచ్చాడు. ఆంజనేయులు మృతదేహం సోమవారం స్వగ్రామానికి చేరుకునే అవకాశం ఉంది. మృతులిద్దరూ అవివాహితులు. ప్రమాదంలో గ్రామంలో యువకులంతా తీవ్ర గాయాల పాలవ్వడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతుడు ఉమా సత్యసాయి (ఫైల్‌ఫొటో)

మృతుడు ఎం.ఆంజనేయులు (ఫైల్‌ఫొటో)

సముద్ర కెరటాలలో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

బీచ్ వద్ద పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. బీచ్‌కు పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు అధిక సంఖ్యలో ప్రత్యేక, ద్విచక్ర వాహనాల్లో ఉదయమే తరలివచ్చారు. పలువురు సముద్ర కెరటాల్లో స్నానాలు చేశారు. చిన్నారులు ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో, ఇసుక తెన్నెలపై ఆటలాడుకున్నారు. ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని సర్వే, కొబ్బరి తోటల్లో సహపంక్తి భోజనాలు చేసి సేద తీరారు.

సమావేశమైన 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కాళ్ల

36 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు కలిసేందుకు కాళ్ల హైస్కూల్ వేదికైంది. 1987-88లో పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. విద్యార్థులంతా ఓ చోట కలిసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. 36 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఒకచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా పూర్వ విద్యార్థులు హాజరవ్వడంతో పాఠశాల ప్రాంగణమంతా పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులతో నిండిపోయింది. వివిధ వృత్తులు ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడి వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రస్తుత బిజీ షెడ్యూల్లో కూడా స్నేహ బంధమే ముఖ్యమంటూ ఓ చోట కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడదామంటూ తీర్మానాలు చేసుకున్నారు. ఆత్మీయ కలయికకు కృషిచేసిన బందారు ప్రతి భోగయ్య, డి.పురుషోత్తం, గనిశెట్టి బాబ్జి, బేతు రాంబాబు, చిన్నం జాన్ మోజెస్, ముత్యం శేఖర్‌బాబు, షేక్ శ్రీను, కోటి సుబ్బారావు, గనిశెట్టి రంగారావు తోటి విద్యార్థులు అభినందించారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982 - 83 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 40 వసంతాల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సుబ్బారావు పేటలోని ఐఎంఎ హాల్లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవా శ్రీనివాస్, బాయిసెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. మిత్రుల సహకారంతో స్నేహ స్పందన ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన మిత్రులకు కళ్లజోళ్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా తమ గురువులైన మాలతి మాధవన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేమూరి శ్రీనివాస్ కవితలు, నటరాజ నృత్య నికేతన్ వంశీకృష్ణ, శిష్యులు రత్నకుమారి, సాంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. వందేమాతరంతో మొదలైన కార్యక్రమాలు జనగణతో ముగిశాయి.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

ప్రజాశక్తి - వీరవాసరం

జిల్లా పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వీరవాసరం గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. విద్య, సాంస్కృతిక, కళ, క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు బత్తుల హనుమంతరావు, పంచన సాయిబాబు, వెంపల రాజామణి, కొల్లా బత్తులు సాగర్, మట్టా వెంకటేశ్వరరావు, చింతా వెంకన్న, తామరపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఉండి : యండగండి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగింపు దశకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఉండి వైస్ ఎంపిపి దత్తాల సుజాత రాణి మాట్లాడుతూ 35 రోజులుగా విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. రోజూ విద్యార్థులు గ్రంథాలయాల ఉపయోగం చవన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చి శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 35 రోజుల పాటు జరిగిన శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేగేశ్న సత్యరాజ్, పాల్గొన్నారు.

పెనుమంట్ర : మార్టేరు వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా మానవత అధ్యక్షులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, రిటైర్డ్ తహశీల్దార్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, నరసాపురం ఆర్‌టిసి మేనేజర్ సత్తి సుబ్బన్న రెడి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జె.రేవంత్ సాయి, వై.నాగమన్నెన్న ప్రసాద్, ఎల్‌వి సూర్య నారాయణ మూర్తి, గ్రంథాలయ మాస్టర్ పిటిఎస్.కుమార్ పాల్గొన్నారు.

తణుకు : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులందరూ రేపటి తరానికి పునాదులన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి శ్రీనివాసరావు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకను గ్రంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాడ బ్రహ్మజీ, సాయిరాం క్రాఫ్ట్ స్టోరు అప్పారావు పాల్గొన్నారు. దాదాపు నెలరోజుల పాటు సుమారుగా 40 మంది విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారని శ్రీనివాసరావు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, బహుమతులను అందించారు. ఈ శిక్షణ శిబిరానికి రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించిన ప్రతి వీరాస్వామి, పాటి బాపయ్య శర్మ, ఎస్.సాల్మన్‌రాజు, లక్ష్మణరాజులను సత్కరించారు. బదుగు చంద్రశేఖర్ విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం గురజాడ బ్రహ్మజీ ఆధ్వర్యంలో అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గణపవరం : విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలని గణపవరం సర్పంచి మూర అలంకారం అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సందర్భంగా ఆదివారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు ఎస్.సుభాషిని అధ్యక్షతన సభ నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సలాది రత్నకుమారి, కన్యాకా పరమేశ్వరి వర్తక సంఘ భవనం ఉపాధ్యక్షులు వంకాయల రామారావు శ్రీనివాసరావు, జి.సుబ్బారావు పాల్గొన్నారు. పిప్పర గ్రంథాలయంలో ఆదివారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభలో వైస్ నాయకులు కాకర్ణాన్ పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఐవి.రాజు, గ్రంథాలయ కమిటీ సభ్యులు, పి.గోవింద, చంటిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆశోక్‌కుమార్, వెంకట్రాజపురం కార్యదర్శి పి.నారాయణమూర్తి, పి.రంగారావు పాల్గొన్నారు.

ఆకివీడు : గ్రంథాలయాలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు వక్తలు అన్నారు. సుమారు 40 రోజులుగా స్థానిక జిల్లా శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీడర్స్ ఫోరం అధ్యక్షులు దాసరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములైన న్యాయవాది నెల్లి సతీష్ కుమార్, ఫ్యాషన్ డిజైనర్ కిషోర్, నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ పుప్పాల సత్యనారాయణ (పండు), ఆదర్శ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి.అహ్మద్, మోటుపల్లి శ్రీనివాసరావు (ఎర్రెడ్డి) మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో

వీరవాసరంలో...

విజేతలకు బహుమతులు, శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి సర్టిఫికెట్లు, స్వీట్ ప్యాకెట్లు అందించారు.

పాలకొల్లు : 35 రోజులుగా పాలకొల్లు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథిగా వంగా నరసింహారావు పాల్గొని బహుమతులు అందించారు.

PUBLIC NOTICE

Under instructions fromm my client M/s. SAI RAM AUTO FINANCE, registered partnership firm vide Regd. No. 39 of 2013, had its regisitered office at D.No. 21-4-10, Satya Sai Towers, TANUKU, W.G.Dist., was duly dissolved by all its partners namely (1) Kondreddi Chandra Sekhar, S/o. Lakshmi Veera Venkata Subba Rao, (2) Kondreddi Lakshmi Veera Venkata Subba Rao, S/o. Sree Rama Murthy, (3) Kondreddi Rajeswari, W/o. Lakshmi Veera Venkata Subba Rao, (4) Kondreddi Sri Lakshmi, W/o. Chandra Sekhar, by mutual consent through dissolution deed Dt. 01-04-2023. Kondreddi Chandra Sekhar is authrized to do all the acts necessary for closure of the business and all the affairs of the firm prior to 01-04-2023. Hence this public notice.

G.S.V.V.PRASAD
Tanuku, 09-6-23. Advocate, Kattamurivari Street, Tanuku. Cell: 93900 18122

In The Court Of The Ist Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 44/2023

Plaintiff: Nuli Sai Kanaka Harsha Praneeth, Rep by G.P.A. Holder Nuli Lakshmana Swamy.

Defendant: Karmuri Naga Venkata Ram Kumar, S/o. Venkata Ratnam, D.No. 7-53, Illaparru Raod, Siddhantham-534326.

పై నెంబరు గ్రంథములో వాది, ప్రతివాదిపై ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేయగా ప్రతివాది దావా సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నందున ది.20-06-2023వ తేదీ ఉదయం గం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల పరోక్షముందు తీర్మానించబడును.

D.RADHA
Advocate, Tanuku.

ఎపిపిఎస్‌సితోనే పోస్టులు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న 118 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ గ్రేడ్-3 పోస్టులను ఎపిపిఎస్‌సి ద్వారా కాకుండా దేవాదాయలో జూనియర్ అసిస్టెంట్లను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో నియమించడాన్ని భారత ప్రజాతంత్ర సమాఖ్య డివైఎఫ్ఐ ఖండించింది. అందులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ రాష్ట్ర దేవాదా య ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను పార్టీ కార్యాలయంలో కలిసి ఈ సమస్య గురించి వివరించి నిరుద్యో గులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల ధనుష్, నాయకు లు బర్ల బాలాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలోని బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం యాత్రికులతో కళకళలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, ఛైర్మన్ కొల్లాటి రామారావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. యాత్రికుల దాహం తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంలో నరసాపురానికి చెందిన రెడ్డెం బాలకృష్ణ సమకూర్చిన మజ్జిగను యాత్రికులకు అందజేశారు.

బాధితునికి కొవ్వలి ఫౌండేషన్ చేయూత

నరసాపురం టౌన్ : ఆపదలో ఉన్న వారికి కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తన వంతు సేవలందిస్తున్నామని కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు తెలిపారు. నరసాపురం పట్టణానికి చెందిన అబ్దుల్ పర్వీన్ గుండె సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అబ్దుల్ పర్వీన్‌కు అవసరమైన మందులను కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెలా అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పర్వీన్‌కు రామ్మోహన్ నాయుడు చేతులు మీదుగా మందులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు ఉన్నారు.

దళితులకు అండగా ఉంటాం : టిడిపి

ప్రజాశక్తి - పాలకొల్లు

వైసిపి ప్రభుత్వానికి దళితులు అంటే చులకన, చిన్న చూపు అని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చించినాడలో దళితుల భూములు పోలవరం, దళిత ఆడబిడ్డలపై దాడులు చేయడం దారుణమన్నారు. దళితులకు తాము అండగా ఉంటామని చెప్పారు.

ఆలయంలో చోరీకి విఫలయత్నం

మొగల్తూరు : మొగల్తూరులోని సుమారు 400 సంవత్సరాల నాటి రాజ్యా గోపాల స్వామి ఆలయంలో దొంగలు చోరీకి ప్రయత్నించారు. ఆలయ అర్చకులు ఎస్ఎల్ఎన్. ఆచార్యులు శనివారం సాయంత్రం పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం యధావిధిగా ఆలయం తలుపులకు తాళం వేసి వెళ్లారు. మరుసటి రోజు తెల్లవారుజామున పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయానికి వచ్చి చూసేసరికి అంతరాలయానికి ఉన్న తాళాలు ధ్వంసమై ఉంది. లోపల ఉన్న బలంగా ఉన్న తలుపులను, తాళాన్ని తొలగించలేక దుండగులు వెనుతిరిగారు. దీంతో ఆలయంలో ఉన్న సామగ్రి చోరీకి గురి కాలేదు. ఆలయంలో పురాతనమైన పంచలోహాలతో ఏర్పాటు చేసిన లక్ష్మీ, సత్యభామ, రాజగోపాలస్వామి విగ్రహాలతో పాటు ఆలయాల్లో, గోదా రంగనాయక స్వామి విగ్రహాలు కూడా ఉన్నాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయ అర్చకులు, గ్రామస్తులు పువ్వాడ శేషగిరి పర్యవేక్షణలో ధ్వంసమైన తలుపులకు మరమ్మతులు చేయించారు.

అలంకారప్రాయంగా సిసి కెమెరాలు

ఆలయంలో ఏ విధమైన సంఘటన జరిగినా తెలుసుకునేందుకు వీలుగా సుమారు మూడేళ్ల క్రితం మూడు సిసి కెమెరాలు అమర్చారు. దానిలో స్టోరేజ్‌హార్డ్ డిస్కును ఏర్పాటు చేయకపోవడంతో చోరీయత్నం జరిగిన సంఘటనకు సంబంధించిన దృశ్యాలు నమోదు కాలేదు. గతంలో స్టోరేజ్ (హార్డ్ డిస్క్) ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

ఉండి : తన భర్త ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి కనిపించడంలేదని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వాండ్రం గ్రామానికి చెందిన గంటా ఆశీర్వాదం ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి ఉదయం ఇంటికి వెళ్లివస్తానని చెప్పి వెళ్లారు. మళ్లీ తిరిగి రాకపోవడంతో ఎక్కడ వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఆయన భార్య వెరోనికాంజలి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఉండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'బిజెపి, వైసిపి దొందూ దొందే'

ఉండి : బిజెపి, వైసిపి దొందూ దొందే అని, బిజెపి ఆజ్ఞలను తూచా తప్పకుండా అమలు చేయడమే వైసిపి పని అని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్ గోపాలకృష్ణరాజు విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అవినీతి వేల కోట్లలో జరుగుతోందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఆరోపించడం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి అండగా నిలిచిన బిజెపి ఇప్పుడు అవినీతి ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 555/2020

Between: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Metla Bhuvaneswari another ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) మెట్ల భువనేశ్వరి, భర్త: నరసింహమూర్తి, హిందువు, స్త్రీ, 51 సం॥లు, డో.నెం. 4-118, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేమూల బాలశంకర్, తండ్రి: య్రయ్య, హిందువు, పురుషుడు, 38 సం॥లు, డో.నెం. 4-125, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు ది.15-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగాను అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 171/2020

Between: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Borra Venkateswara Rao another ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) బొర్రా వెంకటేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, హిందువు, పురుషుడు, 35 సం॥లు, డో.నెం.5-23/a, అడవిపాలెం, యలమంచిలి మండలం.
2) వేమూల య్రయ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 49 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు ది.14-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగాను అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 357/2020

Between: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Kondeti Narayana Rao another ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) కొండేటి నారాయణరావు, తండ్రి: వెంకయ్య, హిందువు, పురుషుడు, 50 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2) వేమూల రాజేశ్వరరావు, తండ్రి: వెంకట రత్నం, హిందువు, పురుషుడు, 50 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు ది.13-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగాను అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 191/2020

Between: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Mide Swarna Leela another ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) మిద్దే స్వర్ణలీల, భర్త: సుబ్బయ్య, హిందువు, స్త్రీ, 46 సం॥లు, డో.నెం. 31-4-2, మస్జిద్ వీధి, పాలకొల్లు.
2) మిద్దే సుబ్బయ్య, తండ్రి: గంగరాజు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 31-4-2, మస్జిద్ వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు ది.14-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగాను అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 199/2020

Between: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...*Plaintiff*
VS
Pajjuri Prameela Rani another ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జూరి ప్రమీలా రాణి, భర్త: విజయ, హిందువు, స్త్రీ, 50 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 18-6-4, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.
2) వేమూల సుబ్బలక్ష్మి, భర్త: చిరంజీవి, హిందువు, స్త్రీ, 55 సం॥లు, వ్యవసాయం, బి.సి.ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు ది.16-06-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగాను అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 8/2022 in O.S.No. 472/2019

డిక్రీహోల్డర్: నిమ్మల వెంకటేశ్వర్లు ...Decree Holder
AND
1) శ్రీమతి దావాల రామ నాగ జయలక్ష్మి
2) దావాల దశరథ రామయ్య ...Judgement Debtor

1వ Judgement Debtor: శ్రీమతి దావాల రామ నాగ జయలక్ష్మి, భర్త: దశరథ రామయ్య, 33 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. పెదపాడు గ్రామం, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా, EJCJC Court.

డిక్రీ హోల్డర్ తరుపున దాఖలు చేసిన ప్రతికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో డిక్రీ హోల్డర్ పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై ఇ.పి. గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 300/2022 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 298/2022 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 296/2022 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 301/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 299/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865

మహారాజశ్రీ భీమవరం ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 297/2022 in I.A.No. 177/2021 in O.S.No. 405/2021

పిటీషనర్: బందారు సత్య నరసింహారావు ...పిటీషనరు /వాది
AND
1) నిమ్మల సత్యనారాయణ (డైడ్)
2) శ్రీమతి నిమ్మల హైమవతి
3) శ్రీమతి గాజుల దేవి
4) నిమ్మల సూర్య రావు ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

2వ రెస్పాండెంటు: శ్రీమతి నిమ్మల హైమవతి, భర్త: లేటు సత్యనారాయణ, 63 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
3వ రెస్పాండెంటు: శ్రీమతి గాజుల దేవి, తండ్రి: లేటు సత్యనారాయణ, 43 సం॥లు, హిందు, స్త్రీ, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.
4వ రెస్పాండెంటు: నిమ్మల సూర్య రావు, తండ్రి: లేటు సత్యనారాయణ, 40 సం॥లు, హిందు, పురుషుడు, డో.నెం. 4-58/1, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, కాళ్ల గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, BJCJ Court.

పిటీషనర్ /వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారాను మీకు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయుటమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట ది.26-06-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథములో మీ సమాధానం తెలియజేయవలెను. లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానం చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, 12-6-2023. అడ్వకేట్, కాళ్ల. సెల్: 98493 56865